
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం


సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | గురువారం 8 మే 2025 | పేజీలు : 4 | వెల : 3/-


## పునర్విభజన చట్టంలో
# అమరావతి పేరు





- ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీకి క్యాబినెట్ ధన్యవాదాలు
- తీరప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమల వద్ద జాగ్రత్తలు వంటి అంశాలపై సమీక్ష
- అమృత్ స్కీమ్ నిధుల సద్వినియోగానికి కొత్త విధానం
- జలవనరుల శాఖలో జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

పునర్విభజన చట్టంలో విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధా ని స్థానంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి పేరును పునర్విభజన చట్టంలో చేర్చేలా చట్ట సవరణ చేయాలని క్యాబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపించనున్నారు. అలాగే, ఈ భేటీలో అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ కి క్యాబినెట్ ధన్యవాదాలు తెలిపింది. 47వ సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం - మిగతా3లో

# తిరుపతిలో ఎల్‌జీ యూనిట్

- యూనిట్ ఏర్పాటుకు శ్రీసిటీలో భూమి పూజ చేసిన మంత్రి నారా లోకేష్
- మేం ఈరోజు ఎల్ జి యూనిట్ కు మాత్రమే కాదు
- ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం
- ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు ప్రారంభం కంటే పెద్దది
- ఇది మన రాష్ట్రంతోపాటు భారతదేశ పారిశ్రామిక వద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి.




**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తిరుపతి**

రాష్ట్రంలో సృష్టించబడే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్ ను ఎలక్ట్రానిక్ పవర్ హౌస్ గా మార్చేందుకు బాటలు వేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. అంతర్జాతీయస్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్ జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్ కు లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... మేం ఈరోజు ఎల్ జి యూనిట్ కు మాత్రమే కాదు - ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు ప్రారంభం కంటే పెద్దది. ఇది మన రాష్ట్రంతోపాటు భారతదేశ పారిశ్రామిక వద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. ఆవిష్కరణ పెట్టుబడిని కలిసే చోట, భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది. రూ. 5,000 కోట్లకు పైగా పెట్టుబడితో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయి తయారీ యూనిట్‌ను తీసుకురావడమే గాక ఎపిని పెట్టుబడుల గమ్యస్థానంగా ప్రపంచ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తోంది.
మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు -

## రేపు ' అనంత ' కు సీఎం చంద్రబాబు

**హంద్రీనీవా సుజల స్రవంతి' కాలువ వెడల్పు పనులను పరిశీలించనున్న సీఎం**

**కాలువ వెడల్పుతో 3,850 క్యూసెక్కులకు పెరగనున్న నీటి సామర్థ్యం**



**(అంకుశం, అమరావతి, మే 8):**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం అనంతపురం జిల్లా ఛాయాపురం గ్రామంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు పనులను పరిశీలించనున్నారు. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ఉండవల్లిలోని నివాసం నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు హెలికాప్టర్ లో బయలుదేరి 10.50 గంటలకు పుట్టపర్తి ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్ లో వజ్రకరూరు మండలం - మిగతా2లో

# అన్ని వ్యవస్థలు నాశనం చేసేశారు

- మనం మాట తప్పలేదు. విలువలు వదల్లేదు.
- 'మీ బాధలు చూశా.. ఇబ్బందిపెట్టిన వారి పేర్లు రాసుకోండి'
- "రాష్ట్రంలో కూటమి సర్కార్.. విలువలు, విశ్వసనీయత లేని రాజకీయాలు చేస్తోంది.
- ఏ నాయకుడు అయినా ఆదర్శంగా ఉండాలి
- మన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు విలువలు, విశ్వసనీయతతో పని చేస్తున్నారు



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తాడేపల్లి**

వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల తో ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు. రాజంపేట, మడకశిర, మున్సిపాలిటీలతో పాటు రామకుప్పం, రొద్దం మండలాల నేతలతో భేటీ అయిన ఆయన... ఇటీవల జరిగిన ఎంపీపీ ఉప ఎన్నికల్లో టీడీపీ అక్రమాలను ప్రస్తావించారు. పచ్చగూండాల దాడుల ను ఎదుర్కొన్నవారిని అభినందించారు. "రాష్ట్రంలో కూటమి సర్కార్.. విలువలు, విశ్వసనీయత లేని రాజకీయాలు చేస్తోంది. ఈ పరిస్థితుల మధ్య తులసి మొక్కల్లా.. తెగువ చూపించి, విలువలతో కూడిన రాజకీయాలకు అర్థం చెప్పి.. వాటిని చంద్రబాబుకు చూపారు.. నిలబడిన మీ అందరికీ - మిగతా3లో


## కేంద్ర ప్రభుత్వంపై
# ఒత్తిడి పెంచండి

**ఆర్డీటీని కాపాడండి.. మంచో ఫెర్రర్ కు అండగా ఉండాలి**

**ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోండి**

**సీఎం చంద్రబాబును కలిసి విన్నవించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ**

Vicente Ferrer
Rural Development Trust



**(అంకుశం, ప్రతినిధి అమరావతి, మే 8):**

55 సంవత్సరాలకు పైగా కరువు నేల అనంతపురం జిల్లాలో బడుగు బలహీన వర్గాల దళితుల పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ను అనంతపురం జిల్లాలో కొనసాగే విధంగాకేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ఆర్డీటీని కాపాడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ గురువారం సీఎం చంద్రబాబు ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆర్డీటీకి సంబంధించి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేఖలో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి. బడుగు బలహీన వర్గాలు దళితులు సంక్షేమం - మిగతా2లో

# పునర్విభజన చట్టంలో అమరావతి పేరు

-మొదటిపేజీ తరువాయి

తెలిపింది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ కార్యక్రమాలపై చర్చించింది. తీరప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమల వద్ద జాగ్రత్తలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించింది.

ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన త్రివిధ దళాలకు క్యాబినెట్ అభినందనలు తెలిపింది. ఆపరేషన్ సిందూర్ అనే పేరు బాగుందని, దేశ ప్రజల భావోద్వేగాలను ప్రతిబింబించేలా ఈ పేరు ఉందని క్యాబినెట్ అభిప్రాయపడింది. ఇదే తరహాలో రాష్ట్రంలోని పలు సంక్షేమ పథకాలకు మంచి పేర్లు పెట్టేలా దృష్టిపెట్టాలని నిర్ణయించింది. దేశ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణానికి సంబంధించి సుదీర్ఘంగా చర్చించారు. విశాఖ, మచిలీపట్నం, నాగాయలంకలలో వంటి ప్రదేశాల్లో భద్రత, కార్యాచరణపై మంత్రులతో సీఎం సుదీర్ఘంగా చర్చించారు. తీర ప్రాంతాల్లో భద్రతకు సంబంధించి జాగ్రత్తగా ఉండాలని మంత్రులకు సీఎం సూచించారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఆర్థిక సాయం పెంపు, రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి మెగా ఈవెంట్స్ నిర్వహించే ప్రతిపాదనకు అంగీకారం తెలిపింది. మున్సిపల్ శాఖ 281 పనులను హైబ్రిడ్ యాన్యూటీ విధానంలో చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. వైకాపా హయాంలో ఆమోదించి కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న 3 చట్టసవరణ బిల్లులను వెనక్కి తీసుకోవాని క్యాబినెట్‌లో నిర్ణయించారు.

క్యాబినెట్ నిర్ణయాలు పాయింట్ల వారీగా..

క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. అందులో ముఖ్యాంశాలివే..

అమృత్ స్కీమ్ నిధుల సద్వినియోగానికి కొత్త విధానం

జలవనరుల శాఖలో జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం



రూ.349 కోట్లతో కాలువల్లో పూడికతీతకు ఆమోదం

చెరువుల్లో మట్టిని రైతులు ఉచితంగా తీసుకెళ్లేందుకు ఆమోదం

కేంద్ర హోంశాఖ వద్ద పెండింగ్ బిల్లులు వెనక్కి తీసుకొనేందుకు నిర్ణయం

పారిశ్రామిక వివాదాల సవరణ చట్టం, లేబర్ లాస్ సవరణ చట్టంవెనక్కి తీసుకుంటూ నిర్ణయం

జాలర్లకు రూ.20వేల చొప్పున ఆర్థిక సాయానికి ఆమోదం

కడప జిల్లాలో ఆదానీ గ్రీన్ ఎనర్జీ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు నెడ్ క్యాప్ ద్వారా 19,164 ఎకరాల భూ కేటాయింపు..

రైతులకు రూ.31వేలు చొప్పున చెల్లించేలా ఆదేశం

కర్నూలు జిల్లాలో సిటీ గ్యాస్ టెర్మినల్ కోసం ఐవోసీకి ఐదెకరాలు

విశాఖలో టూరిజం డెవలప్‌మెంట్ అథారిటీకి 18.7 ఎకరాలు కేటాయింపు

పర్యాటక శాఖ మెగా ఈవెంట్లకు రూ.78 కోట్లు కేటాయింపునకు ఆమోదం

మారిటైమ్ బోర్డు భూములను ఏపీఐఐసీకి బదలాయించేందుకు ఆమోదం

నెల్లూరు భగత్‌సింగ్ నగర్‌లతో కట్టడాలు క్రమబద్ధీకరిస్తూ క్యాబినెట్ ఆమోదం

# అన్ని వ్యవస్థలు నాశనం చేసేశారు

-మొదటిపేజీ తరువాయి

హ్యాట్సాఫ్. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి. కానీ వాటన్నింటినీ దిగజార్చారు చంద్రబాబు. ఈ పరిస్థితి చూడాల్సి వస్తుందని అనుకోలేదు" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

**స్థానిక సంస్థల్లో చంద్రబాబు అనైతిక చర్యలు:**

రామకుప్పంతో ఒక ఎంపీటీసీ చనిపోతే, ఉప ఎన్నిక జరిగింది. అక్కడ మొత్తం 16 మంది వైఎస్సార్‌సీపీకి చెందినవారే. అయినా అక్కడ చంద్రబాబు తమ పార్టీ అభ్యర్థిని పోటీకి పెట్టి, ఆరుగురిని లాక్కునే ప్రయత్నం చేయడంతో పాటు, మన పార్టీ ఎంపీటీలు ప్రయాణిస్తున్న వాహనాన్ని పోలీసుల ద్వారా అడ్డుకున్నారు. కోరం లేకపోయినా, కేవలం ఆరుగురు మాత్రమే అటువైపు వెళ్లినా, ఏకపక్షంగా డిక్లేర్ చేసుకున్నారు. రొద్దం మండలంలో మొత్తం 15 ఎంపీటీసీలు వైఎస్సార్‌సీపీకి చెందిన వారే. అక్కడ ఒకరు చనిపోతే ఉప ఎన్నిక జరిగింది. ఇక్కడా చంద్రబాబు దిక్కుమాలిన రాజకీయం చేశాడు. చెడిపోయిన రాజకీయాలకు దిక్సూచిలా పని చేస్తూ.. మార్గం చూపాడు. పెనుకొండలో ఎంత ప్రలోభపెట్టినా ఒక్కరూ వెళ్లలేదు. మడకశిర ఎస్సీ నియోజకవర్గం. అక్కడా 15 మంది మన పార్టీ వారే. అక్కడా కౌన్సిలర్లను లాగాలని విశ్వప్రయత్నం చేశాడు. అంత కన్నా దిగజారిన నాయకుడు ఎవరూ ఉండరు. అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపాలిటీలో 29 వార్డుల్లో 24 మంది కౌన్సిలర్లు. కేవలం ముగ్గురు టీడీపీ. ఇంకొకరు ఇండిపెండెంట్. అయినా అక్కడా చంద్రబాబు దిక్కుమాలిన రాజకీయం చేశారు.

**చంద్రబాబు సిగ్గు పడాలి**

ఏ నాయకుడు అయినా ఆదర్శంగా ఉండాలి. మన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు విలువలు, విశ్వసనీయతతో పని చేస్తున్నారు. చంద్రబాబు సిగ్గుపడి తల దించుకునేలా మన వాళ్లు రాజకీయాల్లో ఉన్నారు. మనం మాట తప్పలేదు. విలువలు వదల్లేదు. మనం అధికారంలో ఉన్నప్పుడు కోవిడ్ వచ్చింది. రెండేళ్ల తర్వాత స్థానిక ఎన్నికలు జరిగాయి. కోవిడ్ వల్ల రాష్ట్రంలో ఎప్పుడూ చూడని పరిస్థితులు. ఆదాయాలు తగ్గాయి. ఖర్చులు పెరిగాయి. కానీ, ఏనాడూ సాకు చూపలేదు. ఎగొట్టే పని చేయలేదు. మాట తప్పలేదు. చిక్కటి చిరునవ్వుతో ఉన్నాం. మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతి మాటకు కట్టుబడ్డాం. పథకాలు అమలు చేశాం. బటన్ నొక్కాం. మాట తప్పకుండా పని చేశాం కాబట్టే, కోవిడ్‌లో అలా పని చేశాం కాబట్టే.. అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలిచాం

**అవకాశం ఉన్నా తాడిపత్రి వదులుకున్నాం**

నాడు కేవలం రెండు మున్సిపాలిటీల్లోనే టీడీపీకి మెజారిటీ వచ్చింది. తాడిపత్రి మున్సిపాలిటీలో మన పార్టీ వారు 16 మంది గెలిస్తే, టీడీపీ నుంచి 18 మంది గెలిస్తే.. ఎవరినీ లాక్కోవాలని చూడలేదు. అప్పుడు నేను మన ఎమ్మెల్యేను నేను హౌజ్ అరెస్టు చేశాను. దాంతో తాడిపత్రి మున్సిపాలిటీ ఛైర్మన్ పదవిని టీడీపీ గెల్చింది. మనం ఆనాడు అలా రాజకీయం చేస్తే, అదే మాజీ ఎమ్మెల్యేను ఇప్పుడు తాడిపత్రిలోకి అడుగు పెట్టనీయడం లేదు. ఆస్తులు విధ్వంసం చేస్తున్నారు.

**మీ బాధలు చూస్తున్నాను.. హామీ ఇస్తున్నా..**

ఇవన్నీ చూశాక, నేను ఒకటే చెబుతున్నాను. కేవలం వైఎస్సార్‌సీపీని ప్రేమించినందుకు, పార్టీని అభిమానించినందుకు కార్యకర్తలు పడుతున్న బాధను చూశాను. అందుకే జగన్ 2.0 లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తాను. వారికి పూర్తి న్యాయం చేస్తాను. మిమ్మల్ని, కార్యకర్తల్ని ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకోండి. అధికారంలోకి వచ్చాక వారిని చట్టం ముందు నిలబెడదాం. ఈరోజు నువ్వు (చంద్రబాబు, పోలీసులు) చేస్తున్న దుర్మార్గం. వారు ఈరోజు ఏదైతే విత్తనం వేస్తున్నారో రేపు అదే పెరుగుతుంది. అందుకే ఈరోజు దౌర్జన్యాలు చేస్తున్న అధికారులు, పోలీసులు.. ఆరోజు ఎక్కడున్నా, రిటైర్ అయినా, సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టం. అది మామూలుగా ఉండదు.

**చంద్రబాబు ఇవన్నీ ఎందుకు చేస్తున్నాడంటే..**

ఈ రోజు తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలు. సంబంధం లేకున్నా కేసుల్లో ఇరికిస్తున్నారు. ఇలాంటి రాజకీయాలు గతంలో ఏనాడూ చూడలేదు. చంద్రబాబు ఇవన్నీ ఎందుకు చేస్తున్నాడంటే, ఆయన ప్రజల్లో చులకన అయ్యారు. హామీలు అమలు చేయడం లేదు. దీంతో ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. కాబట్టి, ఎవరూ ప్రశ్నించకూడదని, రాష్ట్రంలో భయానక పరిస్థితి సృష్టిస్తున్నాడు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ప్రజల్లో వ్యతిరేకత కనిపించినా, వెంటనే డైవర్షన్. ఒకరోజు తిరుపతి లడ్డూ అంటాడు. ఇంకోరోజు సినీ నటి కేసు.

ఈ రోజు ప్రజలు అడిగే ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పలేదు. టీడీపీ వారు ఎక్కడికి వెళ్ళినా.. ఏం జరుగుతుంది?. నా రూ.15 వేలు ఏమయ్యాయని పిల్లలు, మా రూ.26 వేలు ఏమయ్యాయని రైతులు, అవ్వలు వారి రూ.48 వేలు, యువత తమ రూ.36 వేలు ఏమయ్యాయని అడుగుతారు. ఎన్నికల ముందు మాట ఇచ్చి, మోసం చేయడంతో సమాధానం చెప్పలేని దుస్థితి.

**అన్ని వ్యవస్థలు నాశనం చేసేశారు..**

ఈరోజు అన్ని వ్యవస్థలు నాశనం చేశారు. నాడు%-%నేడు లేదు. ఇంగ్లిష్ మీడియ లేదు. పిల్లలకు ట్యాబ్‌లు లేవు. గోరుముద్ద సక్రమంగా లేదు. గవర్నమెంటు బడులు రివర్స్‌లోకి వెళ్లాయి. పిల్లలు ఎదగాలంటే, ఆ కుటుంబం బాగు పడాలంటే, ఆ పిల్లవాడు బాగా చదవాలి. అందుకే ఫీజు చెల్లించాలి. మన ప్రభుత్వంలో ప్రతి మూడు నెలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యాదీవెన ఇచ్చాం. అందుకే ప్రతి మూడు నెలలకు రూ.700 కోట్లు, అలా ఏటా రూ.2800 కోట్లు, వసతి దీవెన కింద మరో రూ.1100 కోట్లు ఇవ్వాలి. ఇచ్చాం. కానీ, ఈ పెద్దమనిషి చంద్రబాబు గత ఏడాది రూ.3900 కోట్లకు బదులు రూ.700 కోట్లు మాత్రమే ఇచ్చాడు. ఈ ఏడాది ఏమీ ఇవ్వలేదు.

**దీంతో పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు.**

ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు. మనం పక్కాగా అమలు చేశాం. ఇంకా ఆరోగ్య ఆసరా అమలు చేశాం. ఆరోగ్యశ్రీకి నెలకు రూ.300 కోట్లు కావాలి. రూపాయి ఇవ్వలేదు. ఆరోగ్య ఆసరా ఇవ్వడం లేదు. దీంతో పేదలు వైద్యం కోసం అప్పులు చేయాల్సి వస్తోంది. రైతులకు ఏ పంటకూ గిట్టుబాటు ధర రావడం లేదు. రైతు ఈరోజు దళారుల పాలయ్యాడు. టమోటా కిలో రూ.2 కూడా రావడం లేదు. ఆర్బీకేలు నీరు గారిపోయాయి. ఉచిత పంటల బీమా లేదు. మన ప్రభుత్వ హయాంలో ఎక్కడ ప్రకృతి వైపరీత్యం జరిగినా, ప్రభుత్వ యంత్రాంగం కనిపించేది. సీజన్ ముగిసేలోగా వారిని ఆదుకునే వాళ్లం. ఇంకా మనం పెట్టుబడి సాయంగా రూ.13,500 ఇస్తే, రూ.26 వేలు ఇస్తానన్న చంద్రబాబు, వారినీ మోసం చేశాడు.

**అవినీతి రాజ్యమేలుతోంది..**

విచ్చలవిడిగా ఎక్కడ చూసినా అవినీతి యథేచ్ఛగా రాజ్యమేలుతోంది. రైతులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వడం కోసం యూనిట్ విద్యుత్ కొనుగోలు కోసం సెకీతో రూ.2.49కి ఒప్పందం చేసుకుంటే, ఈ రోజు రూ.4.60కి ఒప్పందం చేసుకున్నారు. రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో తెలియదు కానీ, ఊరూ పేరూ లేని ఉర్సా కంపెనీకి రూపాయికి రూ.3 వేల కోట్ల విలువైన భూమి. లులూ కంపెనీకి కూడా రూ.1500 కోట్ల విలువైన భూమి ఇచ్చారు. ఇక మద్యం. ఎక్కడ చూసినా అందుబాటు. ఊరూరా బెల్టుషాప్‌లు. ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. డోర్ డెలివరీ చేస్తున్నారు. ఉచిత ఇసుక పేరుకే. కానీ, ఎక్కువ ధరకు ఇస్తున్నారు. మనం వర్షాకాల సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని 80 లక్షల టన్నులు స్టాక్ పెడితే, ఈ ప్రభుత్వం వచ్చీ రాగానే ఎక్కడికక్కడ అమ్మేసుకున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ఏ కంపెనీ నడపాలన్నా, ఎక్కడ ఏ మైనింగ్ చేయాలన్నా ఎమ్మెల్యేకు కప్పం కట్టాల్సిందే.

**బాండ్ల పేరుతో కొత్త అవినీతి:**

ఇంత పచ్చిగా అవినీతి చేస్తూ, దాన్ని గత మన ప్రభుత్వం మీదకు నెడుతూ, అదే పనిగా తప్పుడు ఆరోపణలు. విమర్శలు చేస్తున్నారు. ఇంకా వాటికి ఎల్లో మీడియా వంత పాడుతోంది. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 అదే పనిగా దుష్ప్రచారం చేస్తున్నాయి. కొత్తగా బాండ్ల పేరుతో అవినీతి. ఏపీ ఎండీసీలో కొత్తగా బాండ్లు జారీ చేస్తూ, అవినీతికి పాల్పడుతున్నారు. అలా కోరుకున్న వారికి గనులన్నీ ఇచ్చుకునే తంతు చేస్తున్నారు. ఇలాంటి అవినీతి వ్యవహారం ఇప్పటి వరకు చూడలేదు.

**మళ్లీ వచ్చేది మనమే:**


చూస్తుండగానే ఏడాది గడిచింది. కళ్లు మూసుకుని తెరిస్తే మూడేళ్లు గడుస్తాయి. మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే, ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే. ఇప్పుడు మిమ్మల్ని వేధిస్తున్న వారెవ్వరినీ వదిలిపెట్టబోము. మనం అధికారంలోకి వచ్చాక, వారిని చట్టం ముందు నిలబెడతాం.

# ఎవరికి ఎర్త్... ఎవరికి బెర్త్?

-మొదటిపేజీ తరువాయి

ద్వారా నాలుగో మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం మరో పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.ఏపీ సీఎం గా చంద్రబాబు ఉన్నారు. డిప్యూటీ సీఎం హోదాను పవన్ కళ్యాణ్ కు కల్పించారు. మరోవైపు క్యాబినెట్లో 24 మంది మంత్రులు ఉన్నారు. ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. ఇప్పుడు తాజాగా నాగబాబుకు పదవి ఇవ్వడం ద్వారా ఆ స్థానం భర్తీ కానుంది. అయితే ఇదే సమయంలో బిజెపి నుంచి సైతం ఒక మంత్రి పదవి డిమాండ్ వచ్చింది. అందుకే బిజెపికి స్థానం కల్పించేందుకు, నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చేందుకు విస్తరణ ప్రకటన చేయనున్నారు సీఎం చంద్రబాబు. నాగబాబుకు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఆయనకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వడమే తరువాయిగా ఉంది. మరోవైపు బిజెపి సైతం మంత్రి పదవి కోరుకుంటుంది.దీంతో మంత్రివర్గ కూర్పు జటిలంగా మారింది. 2024 జూన్ లో టిడిపి కూటమిఅధికారంలోకి వచ్చింది. 164 అసెంబ్లీ స్థానాలతో కూటమి అధికారంలోకి రాగలిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 11 స్థానాలకే పరిమితం అయింది. మూడు పార్టీల కూటమి అధికారంలోకి వచ్చిన తరుణంలో.. మంత్రివర్గంలో సైతం మూడు పార్టీలకు అవకాశం కల్పించాల్సిన అవసరం ఏర్పడింది. జనసేన నుంచి ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కు అవకాశం కలిగింది. బిజెపి నుంచి సత్య కుమార్ యాదవ్ కు ఛాన్స్ దక్కింది. తెలుగుదేశం పార్టీ 20 మంది మంత్రి పదవులు దక్కించుకున్నారు. క్యాబినెట్ లో ఒక మంత్రి పదవిని ఖాళీగా ఉంచారు. అదే పదవిని నాగబాబు ద్వారా భర్తీ చేయనున్నారు. మరోవైపు టిడిపికి చెందిన ముగ్గురు మంత్రులు పదవులు వదులుకుంటారని ప్రచారం నడుస్తోంది. ప్రధానంగా కోస్తా, ఉభయగోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ముగ్గురు మంత్రి పదవుల నుంచి వైదొలుగుతారని ప్రచారం జరుగుతోంది.అయితే ఈసారి మంత్రివర్గంలో చాలామంది సీనియర్లకు అవకాశం చిక్కలేదు. కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన పదిమంది వరకు క్యాబినెట్లో చోటు ఇచ్చారు. అయితే టిడిపికి చెందిన ఓ ముగ్గురు మంత్రులపై వేటుపడనున్నట్లు తెలుస్తోంది. సంబంధిత మంత్రులకు ముందుగానే చెప్పుకొచ్చారని.. ఏడాదిలో పనితీరు బాగానే ఉంటే కొనసాగిస్తామని హామీ ఇచ్చారని.. ప్రస్తుతం వారి పరిస్థితి బాగా లేకపోవడంతో మార్చే అవకాశం వచ్చిందని తెలుస్తోంది. అయితే కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న నేపథ్యంలో ఇటువంటి సాహస నిర్ణయం.. తీసుకుంటారో? లేదో? చూడాలి.

## కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచండి



-మొదటిపేజీ తరువాయి

కోసం పనిచేస్తున్న విద్యవైద్య క్రీడారంగంలో విశేషంగా కృషి చేస్తూ జిల్లా అభివృద్ధికి పాటుపడుతున్నరూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)కి ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ ద్వారా నిధులకు సంబంధించి రెన్యూవల్‌ను పునరుద్ధరించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఆర్డీటీ కార్యకలాపాలకు ఆటంకం లేకుండా చూడాలని కోరారు. 1969లో విన్సెంట్ ఫెర్రర్, అన్నే ఫెర్రర్ దంపతులచే ఆర్డీటీని మొట్ట మొదటి సారిగా అనంతపురంలో స్థాపించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదరికం, బాధలు, అన్యాయాలను నిర్మూలించేందుకు, సమాన అవకాశాలు, సంపదను అందరికీ అందించేందుకు సంస్థను స్థాపించారు. తద్వారా కరువు పీడిత ప్రాంతాల్లో ఫుడ్%-%ఫర్%-%వర్క్ కార్యక్రమాన్ని ప్రారంభి వేలాదిగా బావులు తవ్వటం, లక్షలాది గృహాల నిర్మాణం, కుష్టు వ్యాధి కేంద్రం స్థాపన వంటి పనులు చేపట్టింది. తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించి కూలీలను రైతులుగా మార్చడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సౌకర్యాలను మెరుగు పరిచేందుకు మొబైల్ లైబ్రరీలు, స్కూళ్లు ఏర్పాటు చేయడమే కాకుండా స్కాలర్‌షిప్‌లను అందిస్తోంది. బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కణేకల్‌లలో రెండు సెకండరీ ఆసుపత్రులు, ఒక ప్రైమరీ హెల్త్‌కేర్ సెంటర్‌ను స్థాపించి రోజువారీ 3 వేల మంది పేదలకు ఆసుపత్రుల ద్వారా సేవలను పొందుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులే కాకుండా నేరుగా విదేశాల నుంచి నిధులు తెచ్చి అనంతపురం జిల్లాతో పాటు కర్నూలు, చిత్తూరు, నెల్లూరు జిల్లాలు, తెలంగాణలోని పలు ప్రాంతాల్లోని వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం పని చేస్తున్న సంస్థ ను కాపాడాలని కోరారు.

## రేపు ' అనంత ' కు సీఎం చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

ఛాయపురంలో జరుగుతున్న కాలువ వెడల్పు పనులను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 12.15 నుంచి 1.45 గంటల వరకు అక్కడి ప్రజలతో మాట్లాడుతారు. తిరిగి 2.30 గంటలకు హెలికాప్టర్ లో బయలుదేరి 3 గంటలకు పుట్టపర్తికి చేరుకుంటారు. తర్వాత అక్కడి నుంచి విమానంలో బెంగళూరు చేరుకొని తాజ్ హోటల్లో జరిగే కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం రాత్రి 7 గంటలకు బెంగళూరు విమానాశ్రయం నుంచి విమానంలో బయలుదేరి హైదరాబాద్ కు చేరుకుంటారు.

సీమ జీవనాడి..

రాయలసీమ జీవనాడి హంద్రీనీవా సుజల స్రవంతి నిర్మాణం పనులు వేగవంతం చేసి... త్వరితగతిన ప్రాజెక్టును పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టుదలగా ఉన్నారని పార్టీ నేతలు వెల్లడించారు.

రూ.3,873 కోట్లతో పనులు

హంద్రీనీవా ప్రాజెక్టులో ఫేజ్ - 1, 2 కింద 554 కి.మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు మొత్తం రూ.3,873 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఫేజ్-1 కింద రూ.696 కోట్లతోనూ, ఫేజ్-2 కింద రూ.1,256 కోట్లతో హెచ్.ఎన్.ఎస్.ఎస్ ప్రధాన కాలువ, పుంగనూరు బ్రాంచ్ కాలువ పనులు చేపట్టారు. పుంగనూరు బ్రాంచ్ కాలువ పనులను రూ.480 కోట్లతో ఈ ఏడాది జనవరిలో ప్రారంభించారు. ఇప్పటివరకు 15 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. రూ.197 కోట్లతో కుప్పం బ్రాంచ్ కాలువ పనులు ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించగా, ఇప్పటివరకు 40 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. ఫేజ్ 2 పూర్తయితే మెయిన్ కెనాల్ నుంచి 2,520 క్యూసెక్కులు, పీబీసీ నుంచి 840 క్యూసెక్కులు నీటి సరఫరాకు వీలవుతుంది.

హెచ్.ఎన్.ఎస్.ఎస్

మెయిన్ కాలువకు సంబంధించి రూ.590 కోట్లతో 400 కి.మీ నుంచి 490 కి.మీ వరకు లైనింగ్ పనులకు, అలాగే రూ.291 కోట్లతో 490 కి.మీ నుంచి 554 కి.మీ వరకు లైనింగ్ పనులకు, నీవా కాలువకు సంబంధించి రూ.362 కోట్లతో 0 కి.మీ నుంచి 123 కి.మీ వరకు పనులు చేపట్టాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

పనులు పూర్తయితే..

ప్రాజెక్టు పూర్తయితే ఫేజ్ - 1 కింద కర్నూలు జిల్లాలో 77,094, నంద్యాల జిల్లాలో 2,906, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలు... మొత్తం 1,98,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఫేజ్ - 2 కింద అనంతపురం జిల్లాలో 33,617, సత్యసాయి జిల్లాలో 1,93,383, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు కలిపి మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో 6,02,500 ఎకరాలకు సాగునీరు లభిస్తుంది. మొత్తం 81 మండలాల్లో 33 లక్షల మందికి త్రాగు నీటి సరఫరాకు అవకాశం లభిస్తుంది. ఈ ప్రాజెక్టు పనుల రేపు స్వయంగా పరిశీలించి ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశా నిర్ధేశం చేయనున్నారు.

## తిరుపతిలో ఎల్‌జీ యూనిట్

-మొదటిపేజీ తరువాయి

మా జైత్రయాత్ర కొనసాగుతుంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా ఎల్ జి శ్రీసిటీ యూనిట్ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు... ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై చంద్రబాబునాయుడు గారి నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. మేము సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడంమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నాం. శ్రీసిటీలో ఔఏ ఎలక్ట్రానిక్స్ అత్యాధునిక తయారీ కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా మీ ముందుకు రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఔఏ ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హాంగ్ జు జియోన్, ఔఏ, దాని విక్రేత కంపెనీల నాయకత్వ బందాలు, భాగస్వాములందరికీ నేను హదయపూర్వక స్వాగతం పలుకుతున్నాను. ఎల్‌జీ ఫ్యాక్టరీ అధునాతన గృహోపకరణాలైన రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు స్మార్ట్, ఇంధన %-%సమర్థవంతమైన సాంకేతికతతో ఉత్పత్తులను అందిస్తుంది. ఒక స్మార్ట్ ఫ్యాక్టరీ, ఒక స్మార్ట్ రాష్ట్రం, ఒక స్మార్ట్ దేశం యొక్క సరికొత్త ప్రయాణం ఈరోజు ప్రారంభమవుతుంది. ఇది కేవలం తయారీ గురించి కాదుఇది జీవన భవిష్యత్తును రూపొందించడం గురించి. ఇది ఉద్యోగాలను సష్టించడం, మన యువతకు సాధికారత కల్పించడం, జీవితాలను మార్చడం గురించి. మేము కేవలం కర్మాగారాలను నిర్మించడం లేదుబీ మేము రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం. ఎల్ జి ప్రధాన యూనిట్ దాదాపు 1,500 ప్రత్యక్ష ఉద్యోగాలను సష్టిస్తుంది. ఔఏ ముఖ్య విక్రేతలు అదనంగా ?839 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా మరో 690 కి పైగా ఉపాధి అవకాశాలను కల్పిస్తారు. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన భారీ ప్రభావాన్ని చూపుతుంది. ఇది కంపెనీకి ఒక కొత్త ఆవిష్కరణ కంటే ఆంధ్రప్రదేశ్ యువతకు కలల సాకార క్షణం. ఎల్‌జీ సప్లయ్ చైన్ ను మరింత బలోపేతం చేయడమేగాక దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించే హైటెక్ యూనిట్. ఎల్ జి నాలుగు కీలక విక్రేత భాగస్వాములైన ఎకోరియా, కురోడా ఎలక్ట్రిక్, హేంగ్ సంగ్ ఇండియా, క్యుంగ్‌సంగ్ ప్రెసిషన్ అండ్ టేసంగ్ ఎలక్ట్రానిక్స్ భాగస్వామ్య శక్తి పురోగతికి పాస్‌పోర్ట్ లాంటివి. ఇది వారి ఉమ్మడి సహకార వద్ధి శక్తిని చాటడమేగాక ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ తనను తాను ఎలా నిలబెట్టుకుంటుందో కూడా ప్రపంచానికి చూపిస్తుంది.

# ప్రైవేటు రుణాలు తీసుకుని మహిళలు మోసపోవద్దు..






- పరిటాల సునీత
- 3.41కోట్ల స్త్రీ నిధి రుణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత
- ప్రజలు ఒక్కసారి చేసిన తప్పువల్ల రాష్ట్రం అధోగతిపాలైంది
- ఈనెలలోనే అమ్మకు వందనం, అన్నదాత సుఖీభవా

**అంకుశం న్యూస్ అనంతపురం మే 8:** చంద్రన్న పాలనలో మహిళా సంక్షేమమే లక్ష్యంగా మహిళల కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారనిస్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాన్ని క్రమం తప్పకుండా చెల్లించాలని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలో డీ.ఆర్.డి.ఏ ఆధ్వర్యంలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు స్త్రీనిధి రుణాలు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా మొత్తం 106 సంఘాల్లోని 398మంది మహిళలకు 3.41కోట్ల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్.డి.ఏ అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఒకప్పుడు వంటిళ్లు, పొలం పనులు తప్ప వేరే లోకం తెలియని మహిళలను పురుషులతో సమానంగా వ్యాపారం చేసే స్థాయికి తీసుకొచ్చింది.. ముఖ్యమంత్రి చంద్రబాబేనన్నారు. అప్పట్లో మహిళల్ని చూసి మగవాళ్ల ఎగతాళి చేసే వారని.. కానీ ఇప్పుడు వారు కూడా మహిళల మీద ఆధారపడే పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పుడు తీసుకున్న రుణాన్ని క్రమం తప్పకుండా చెల్లించాలని సూచించారు. ఈ రుణాలను ఇంట్లో వస్తువులు కొనుగోలు చేసేందుకు కాకుండా స్వయం ఉపాధి కోసం వినియోగించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ఒక్కొక్క మహిళకు 10వేల రూపాయలు పసుపు కుంకుమ డబ్బు ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఆ ఎన్నికల్లో మోసం చేశారని.. ఆతర్వాత ఐదేళ్లు ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో అందరూ చూశారన్నారు. అప్పుడే ముఖ్యమంత్రిగా మళ్లీ చంద్రబాబు వచ్చి ఉండి ఉంటే హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి చేసి.. పేరూరు జలాశయానికి నీరు కూడా వచ్చేదన్నారు. రాష్ట్రం అధోగతి పాలైందని తెలుసుకుని మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబును తెచ్చుకున్నామన్నారు. కచ్చితంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తారన్నారు. ఈ నెలలోనే అమ్మకు వందనం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా వారందరికీ 15వేల చొప్పున అలాగే అన్నదాత సుఖీభవ డబ్బు ప్రతి రైతుకు అందుతుందన్నారు. కొత్త రేషన్ కార్డులకు కూడా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చున్నారు. మరోవైపు కొత్త పింఛన్లు కూడా త్వరలోనే వస్తాయని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు...

# మహిళా సాధికారిత లక్ష్యం

- టెండర్ల ఖరారు ప్రక్రియ, ఏజన్సీల ఎంపిక ఎంతో పారదృకంగా జరిగింది
- నిర్ణీత లక్ష్యాన్ని మించి కుట్టు శిక్షణకు మహిళల నుండి అనూహ్య స్పందన
- రాష్ట్ర బి.సి.,ఇ.డబ్ల్యు.ఎస్. సంక్షేమం, చేనేత మరియు టెక్సటైల్స్ శాఖ మంత్రి ఎస్.సవిత

**అంకుశం ప్రతినిధి అమరావతి, మే 8:** రాష్ట్రంలోని బడుగు, బలహీన మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళల సాధికారిత లక్ష్యంగా కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతున్నదని రాష్ట్ర బి.సి., ఇ.డబ్ల్యు.ఎస్. సంక్షేమం, చేనేత మరియు టెక్సటైల్స్ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబరులో పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి పలు కార్యక్రమాలను అమలు చేయడం జరుగుచున్నదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బి.సి. సంక్షేమానికై ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.48 వేల కోట్ల బడ్జెట్ ను కేటాయించడం జరిగిందన్నారు. అదే విధంగా మహిళా సాధికారతకై పెద్ద ఎత్తున కుట్టు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఈ కార్యక్రమానికి మహిళల నుండి అనూహ్యమైన స్పందన వస్తున్నదన్నారు. దాదాపు 1,02,800 మందికి కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని అందజేయాలని లక్ష్యంగా నిర్ధేశించుకోగా, ఇప్పటికే దాదాపు 3.36 లక్షల మంది కుట్టు శిక్షణ పొందేందుకు తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 720 కేంద్రాల్లో కుట్టు శిక్షణా కార్యక్రమాలను అందజేయడం జరుగుచున్నదన్నారు. ఎంతో పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే ప్రతి పక్షపార్టీ నాయకులు విమర్శించడం సమంజసం కాదన్నారు. టెండర్ ప్రక్రియకు ముందు ప్రభుత్వం ఆమోదించబడిన యూనిట్ విలువ రూ.25,000/- లు అయినప్పటికీ, టెండర్ ప్రక్రియ పూర్తికాబడిన తదుపరి L1 రేటు ప్రకారం ట్రైనింగ్ ఖర్చులు మరియు ISI ప్రామాణికం కలిగిన నాణ్యమైన కుట్టు మిషను (రెండు సంవత్సరముల వారంటీతో) వెరసి ఒక్కొకరికి రూ.21,798/- చొప్పున రాష్ట్ర స్థాయి టెండర్ కమిటీ ఆమోదించడమైందన్నారు. శిక్షణ కార్యక్రమము నిర్వహణ విషయములో APCFSS వారి సహకారముతో ఆధార్ బేస్డ్ ఫేషియల్ రెకగ్నిషన్ సాఫ్ట్వేర్ ద్వారా ప్రతిరోజు శిక్షణ ప్రారంభ సమయము మరియు శిక్షణ ముగింపు సమయము నందు రెండు పర్యాయాలు అటిండెన్సు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. కుట్టు మిషన్లను శిక్షణా కార్యక్రమము పూర్తి అయిన పిదప 75 % హాజరు సాధించిన మహిళల కు



మాత్రమే కుట్టు మిషన్లను అందజేయడం జరుగుచున్నదన్నారు. రాష్ట్ర వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి శిక్షణ కేంద్రములో శిక్షణ పొందే వారికి అవసరమైన టేపు, కత్తెర, స్కేల్ తదితర ఉపకరణములను సంబందిత స్కిల్ ట్రైనింగ్ పార్టనర్ ద్వారా అందజేయడం జరుగుచున్నదన్నారు.
సంబందిత బిల్లులను అధికారుల ధృవీకరణ తదుపరి మిగిలిన సొమ్మును చెల్లించడం జరుగుచున్నదని ఆయన తెలిపారు.

## మే 20వ తేదీ దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు వేమయ్య పిలుపు



**అంకుశం న్యూస్ పుట్టపర్తి మే 8:** మే 20వ తేదీన దేశవ్యాప్త సమ్మె లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని సత్యసాయి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈరోజు శ్రీ సత్యసాయి జిల్లా ఏఐటీయూసీ జిల్లా సమితి సమావేశం పుట్టపర్తి సిపిఐ కార్యాలయం నందు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షులు వేమయ్య హాజరు కావడం జరిగింది. ఈసందర్భంగా వేమయ్య యాదవ్ మాట్లాడుతూ మే20వ తేదీ దేశవ్యాప్త సమ్మెలో కార్మిక లోకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. సంఘటిత, అసంఘటిత కార్మికులు, ఉద్యోగులు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వినోద్ కుమార్ మాట్లాడుతూ మే20వ తేదీ లోపు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ సమ్మె సందర్భంగా బైక్ ర్యాలీలు,సదస్సులు, రౌండ్ టేబుల్ సమావేశాలు, నియోజకవర్గాల వారిగా మరియు మండల సన్నాహక సమావేశాలు నిర్వహించి దేశవ్యాప్త సమ్మె పెద్ద ఎత్తున జయప్రదం కోసం అన్ని ప్రజాసంఘాలు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారులిఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చౌలురు రవికుమార్, మారుతి రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శిలు పెనుగొండ రమేష్, జబివుల్లా, జిల్లా నాయకులు రాజగోపాల్, ముత్యాలప్ప, నారాయణస్వామి, సురేష్, చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు

# పుట్టపర్తి విమానాశ్రయంలో భారీ భద్రత

- అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రతలి
- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్
- ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి
- జిల్లా ఎస్పీ వి రత్న



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, మే 08 :** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి ఏర్పాటుకు రేపు ఉదయంఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటించే ప్రాంతాలలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. ఈనెల 09వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి గారు ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి ( హెచ్ఎన్ఎస్ఎస్) కాలువ వెడల్పు పనులను పరిశీలించేందుకు విచ్చేయనున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ నుండి ప్రత్యేక విమానంలో ముఖ్యమంత్రివర్యులు పుట్టపర్తి విమానాశ్రయం కి చేరుకుంటారు ముందస్త పర్యటన ఏర్పాట్లు భాగంగా ఈనేపథ్యంలో గురువారం పుట్టపర్తి విమానాశ్రయం నందు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్పీ . రత్న,
ఎస్.ఎస్.జి ఆఫీసర్స్ కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కాన్వాయ్ కి సంబంధించిన రూట్ ను పరిశీలించారు. శు క్రవారం ఉదయం విజయవాడ విమానాశ్రయం నుండి ఉదయం బయలుదేరి ఉదయం 10.50 పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో ఉదయం 10.55 గంటల నుండి అనంతపురం జిల్లా, ఉరవకొండ నియోజకవర్గం బయలుదేరి వెళ్తారు, తిరిగి మధ్యాహ్నం 3.00 గంటలకు హెలికాప్టర్లో పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుంటారు. కొంత సమయం విమానాశ్రయం లో విశ్రాంతి తీసుకొని మధ్యాహ్నం 3.10 నిమిషాలకు బెంగళూరు విమానాశ్రయానికి బయలుదేరి వెళ్తారు. ఈ సందర్భంగా



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. మార్కింగ్ ఇవ్వాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని, అంబులెన్స్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు.ఏఎస్ఎల్(అడ్వాన్సుడ్ సెక్యూరిటీ లైయిజన్) నిర్వహించి అధికారులు చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యుడు జయంతి సందర్భంగా కార్యకర్తలు ఏర్పాటు చేసిన పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 08:** అనపర్తి పంచాయతీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకసభ్యులు,మాజీ శాసనసభ్యులు స్వర్గీయ శ్రీ నల్లమిల్లి మూలారెడ్డి జయంతి సందర్బంగా కార్యకర్తలు,అభిమానులు, కూటమి నాయకులు మద్య కేక్ కట్ చేసిన కుమారుడు తగ్గతనయుడుగా ప్రజల మన్ననలు పొందుతున్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. తరువాత కార్యక్రమంలో భాగంగా ..అనపర్తి ఏరియా ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు,రొట్టెలు అందచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల తెలుగు మహిళలు,అనపర్తి టౌన్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మానం గురవయ్యను పరామర్శించిన దారపనేని

**కనిగిరి మే 8 అంకుశం న్యూస్:**



కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్, తూర్పు కోడిగుడ్లపాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మానం గురవయ్యను గురువారం కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పరామర్శించారు. ఇటీవల కొంత అస్వస్థతకు గురైన గురవయ్య విజయవాడలోని కార్పొరేట్ వైద్యశాలలో మెరుగైన వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో స్వగ్రామానికి తిరిగి వచ్చారు. దారపనేని, మానం గురవయ్య స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి పై సమాచారం అడిగి తెలుసుకుని ఆరోగ్యంపై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలని సూచించారు.మిరియం సుబ్బరాయుడు, దారపనేని నరసింహారావు, మానం వెంగళరావు, బొడ్డు రవి, నాగం నాగరాజు తదితరులు మానం గురవయ్యను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన కోసం పటిష్టమైన ఏర్పాట్లు

- : రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్





**అంకుశం న్యూస్ అనంతపురం, మే 08 :** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కోసం పటిష్టమైన ఏర్పాట్లు వేగవంతంగా చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆదేశించారు. గురువారం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్ద ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులు, గ్రామ సభకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పరిశీలించారు. ఏర్పాట్లు ఎంతవరకు పూర్తయ్యాయి, తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి అధికారులతో మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే పనులన్నింటిని పరిశీలించడానికి వస్తున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. హెలిప్యాడ్, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ, ప్రజావేదిక సభకు సంబంధించి ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. సభకు హాజరయ్యే వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని, వాహనాల పార్కింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసినందుకు అన్ని రకాల ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ కార్యాలయం అధికారులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇప్పటివరకు
# 68,379 బంగారు కుటుంబాలను గుర్తించాం



- సమాజంలోని సంపన్న వర్గాలైన ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు, పైస్థాయి ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, ఉన్నత స్థాయిలో ఉన్న 10 శాతం వక్తులను గుర్తించి వారి ద్వారా దిగువ ఉన్న 20 శాతం కుటుంబాలకు సహాయం అందించేలా చర్యలు

- : ప్రెస్ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

**అంకుశం న్యూస్ అనంతపురం, మే 08 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో గురువారం జీరో పావర్టీ పి4 బంగారు కుంటుంభం & మార్గదర్శి కార్యక్రమం, అకాల వర్షాల వల్ల వచ్చే ఉరుములు, మెరుపుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం, దాతల, ప్రజల భాగస్వామ్యం ( P 4) - ప్రభుత్వ విధానమని, రాష్ట్రంలోని దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 20 శాతం నిరుపేదలను, బలమైన సాంఘిక సంక్షేమ కార్యక్రమాల ద్వారా చేయూతనిచ్చి వారిని దారిద్ర్యం నుండి బయటపడేలా రాష్ట్ర ప్రభుత్వం ఒక క్రొత్త విధానానికి 'శ్రీకారం' చుట్టిందన్నారు. 'వికసిత్ భారత్' లో భాగంగా 'స్వర్ణాంధ్ర ఏ 2047' క్రింద రాష్ట్రాన్ని రూ.2.4 ట్రిలియస్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్ది మన రాష్ట్ర తలసరి ఆదాయాన్ని %వి%43,000 లకు (సుమారు రు.50,00,000) పెంచడానికి మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పథకాలను రచించిందని, 'స్వర్ణాంధ్ర ఏ 2047' దార్శనికతలో భాగంగా మన ముఖ్యమంత్రి 10 సూత్రాలను' రూపొందించడం జరిగినది, అందులో అతి ముఖ్యమైనది "పేదరిక నిర్మూలన" అని అన్నారు.

- 'స్వర్ణాంధ్ర ఏ 2047' లో భాగంగా అతి ముఖ్యమైన ఈ "పేదరిక నిర్మూలన" లక్ష్యాన్ని చేరుకోవడానికి కేవలం ప్రభుత్వమే కాకుండా సమాజం యొక్క సమిష్టి కృషి కూడా చాలా అవసరమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ (P4 పాలసీ) అనే విధానాన్ని అమలులోకి తెచ్చిందని, దీని ద్వారా దాతల వనరులను, సేవలను ఒక భాగస్వామ్య విధానంలో వినియోగించుకొని తద్వారా వచ్చే ఉత్పాదకతను ప్రజలు ఉపయోగించుకొనేలా చేసి పేదరికాన్ని నిర్మూలించడానికి పథకాలు రచిస్తోందన్నారు. ఇందులో భాగంగా సమాజంలోని సంపన్న వర్గాలైన NRI లు, పారిశ్రామికవేత్తలు పైస్థాయి ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న 10 శాతం వక్తులను గుర్తించి వారి ద్వారా సమాజంలో దిగువ ఉన్న 20 శాతం కుటుంబాలకు సహాయం అందించడం జరుగుతుందన్నారు. అంతిమంగా సంపన్న కుటుంబాలు సాంప్రదాయ దాతృత్వాన్ని అధిగమించి, గొప్ప నిబద్ధతతో వ్యవహరించి అణగారిన కుటుంబాన్ని తమ స్వంత కుటుంబముగా దత్తత తీసుకొని, వారి ఆర్థిక, ప్రణాళిక, విద్య మరియు కెరీర్ ఎంపికలపై సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడంలోను, కష్టాల్లో ఉన్న వారి పిల్లల విద్యకు నిధులు సమకూర్చడంలోను, సూక్ష్మ తరహా పరిశ్రమలు ప్రారంభించడానికి స్వయం సహాయక బృందాల (SHG) సభ్యులకు ఆర్థిక లేదా వస్తుపరమైన రూపాలలో సహాయం అందించడంలోను, యువత దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వానికి దారితీసే ఉద్యోగాలను పొందడంలోను, వృత్తిపరమైన నైపుణ్యత కలిగిన వారు ఉపాధి అవకాశాలను సులభతరం చేస్తూ సహాయపడంలోను, ప్రతి కుటుంబం ప్రభావవంతమైన ఫలితాలను సాదించడానికి విభిన్న మార్గాలను దాతృత్వ విలువలతో కూడిన %ూ%4 సహకరిస్తుందన్నారు. సంపన్న వర్గాలైన 10 శాతం మందిని మార్గదర్శులుగా, దిగువ ఉన్న 20 శాతం కుటుంబాలను బంగారు కుటుంబాలుగా నిర్వచించడం జరిగిందని, ప్రభుత్వం దగ్గర వున్న డాటా మరియు సర్వేల ఆధారంగా బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, జిల్లాలో ఇప్పటివరకు 68,379 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు.

- బంగారు కుటుంబాలను మార్గదర్శకులతో అనుసందానం చేయడనికిగాను ప్రత్యేకంగా zeropovertyp4.ap.gov.in అనే వెబ్ సైటును ప్రభుత్వము రూపొందించిందని, బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలనుకునే మార్గదర్శకులు ఈ వెబ్ సైటులో రిజిస్టర్ చేసి, లాగిన్ అయ్యి, వారు దత్తత తీసుకోవాలనుకున్న జిల్లా, నియోజకవర్గము, మండలము మరియు గ్రామము సచివాలయమును ఎంపికచేసుకొని అందులోగల బంగారు కుటుంబాల జాబితా నుండి దత్తత తీసుకోవాలి అనుకుంటున్న బంగారు కుటుంబము లేదా కుటుంబాలను ఎంచుకోవచ్చున్నారు. జిల్లాలోని NRI లు, పారిశ్రామికవేత్తలు సంపన్న కుటుంబాలు ముందుకు వచ్చి పేదలకు సహాయం చేయవలసిందిగా కోరుకుంటున్నామన్నారు.

- ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ లో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, సిపిఓ అశోక్ కుమార్, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రతి ధాన్యం గింజను
# కొనుగోలు చేస్తుంది-మంత్రి తండ్రి సత్యం హామీ

అన్న దాతకు అండగా కూటమి ప్రభుత్వం

రైతులు ఆందోళన పడొద్దు- కూటమి పార్టీ నేత వాసంశెట్టి సత్యం

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 08:** అకాల వర్షానికి తడిసిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతన్నలకు అండగా ఉండి ఆదుకుంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి తండ్రి కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం రైతులకు భరోసా ఇచ్చారు. గురువారం కె. గంగవరం మండలంలోని పలు గ్రామాల్లోని రైతులను కలిసి వారి సమస్యలపై మాట్లాడారు. కూళ్ల గ్రామంలో రైతులుతో అకాల వర్షంతో తడిసిన ధాన్యం విషయమై మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ లతో మాట్లాడారని వెల్లడించారు. తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వ మద్దతు ధరకే కొనుగోలు చేసి అన్నదాతకు అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండి సహకరిస్తున్నారన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రల ద్వారా తడిసిన ధాన్యం, తేమ ఉన్నా సరే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతాంగం ఎవరూ ఆందోళన చెందవద్దని రైతులకు ధైర్యం చెప్పారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే రైతన్నలు తమ దృష్టికి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొస్తే సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఆరుగాలం కష్టపడి దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతలకు న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, రైతులు ఉన్నారు.

# అనపర్తి, బిక్కవోలు మండలాలకు అగ్రికల్చర్ సంబంధించిన అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే నల్లమిల్లి.

సమీక్షలలో రైతులు ధాన్యం అమ్ముకోడానికి పడుతున్న ఇబ్బందులు గుర్తించి అధికారులపై సీరియస్ అయిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 08:** ధాన్యం కొనుగోలు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతు సేవా కేంద్రాల వద్ద రైతుల నుండి సరిగా ధాన్యాన్ని కొనుగోలు చేయలేకపోతున్న అగ్రికల్చరల్ అధికారులను ఎమ్మెల్యే నల్లమిల్లి హెచ్చరించి ప్రభుత్వం ఆలోచన చేసిన విధంగా రైతు పండించిన ప్రతీ ధాన్యపు గింజను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయవలసిందేనని ఎమ్మెల్యే నల్లమిల్లి ఆదేశించారు. కేంద్రప్రభుత్వం, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ధాన్యం కొనుగోలు అంశంలో రైతులకు ఇబ్బంది పడకూడదని చర్యలు తీసుకుంటే క్షేత్ర స్థాయిలో అధికారుల నిర్లక్ష్యం వల్ల, అవగాహనాలోపం వల్ల ఇబ్బందులు తప్పడం లేదని నల్లమిల్లి అన్నారు. గత సీజన్ లో అన్నీ సక్రమంగా జరిగి ప్రభుత్వానికి మంచిపేరు వచ్చింది కానీ ఈ సీజన్ లో అధికారులు కారణంగా ఇబ్బందులు వస్తున్నాయి .. గత మూడ్రోజుల క్రితం పౌరసరఫరాల శాఖా మంత్రి 3 జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించి స్పష్టమైన హామీఇచ్చారు. 50 వేలు అదనంగా టార్గెట్ ఇస్తానని వారు చెప్పినప్పట్టికీ అధికారులు మీనమేషాలు లెక్కిస్తానే ఉన్నారని నల్లమిల్లి అన్నారు. రైతు సేవా కేంద్రాలలో టార్గెట్లు లేవని చెపితే రైతు వెంటనే రైస్ మిల్లరు దగ్గరకు వెళడం బొండాలు రకం ధాన్యానికి మార్కెట్ లేదనే సాకుతో వారు ధర తగ్గించి కొనడానికి ప్రయత్నించడం జరుగుతుందని నల్లమిల్లి అన్నారు. ఈ విధంగా రైతు నష్టపోకూడదనే ఆలోచనతో మంత్రిగారు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా సరే అది ఇక్కడ ట్రాక్ ఎక్కలేదు. ఇపుడు జరిగిన రివ్యూలో కనబడిన స్పష్టమైన లోపాలను జాయింటు కలెక్టరు దృష్టికి తీసుకెళతానని నల్లమిల్లి అన్నారు. కొనగోలు పూర్తయ్యే వరకు దీనిపై మానిటరింగ్ చేయడం జరుగుతుంది. రైతులకు న్యాయం జరిగే వరకూ ఎట్టి పరిస్దితులలోనూ రాజీపడబోమని నల్లమిల్లి స్పష్టం చేసారు



## మృతిచెందిన టీడీపీ కార్యకర్త వేణు గోపాల్ ఇంటికి వెళ్లి పరామర్శించిన మాజీ మంత్రి.

**అంకుశం న్యూస్ కదిరి:08:** నలమాడ మండలం యర్రవంక పల్లి లో వేణు కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త వేణుగోపాల్ కుటుంబాన్ని బుధవారం యర్ర వంకపల్లిలోని వారి నివాసానికి వెళ్లి మృతుడు వేణుగోపాల్ తల్లిదండ్రులు నరసప్ప వేణు గోపాల్ భార్య లక్ష్మి ,కుమారుడు నందకుమార్ ను పరామర్శించి వారిని ఓజార్చి ధైర్యం చెప్పారు. అన్ని విధాలుగా మీ కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వం నుంచి పార్టీ పరంగా అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. మాజీ మంత్రితోపాటు స్థానిక టిడిపి నాయకులు ప్రసాద్ రెడ్డి అన్నం లక్ష్మీనారాయణ రామాంజనేయులు మధు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మవరం నియోజకవర్గం ఎస్ సి సెల్ అధ్యక్షుడిగా గరుడంపల్లి నారాయణ స్వామి



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 8:** ధర్మవరం నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షుడిగా నియమింపబడిన గరిడంపల్లి నారాయణస్వామి గారిని సందర్భంగా వైస్సార్సీపీ ఎస్ సి సెల్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ని ఈ సందర్బంగా ఘనంగా సత్కరించడం జరిగినది కార్యక్రమం sc నాయకులు వైస్సార్సీపీనాయకుడు ఎమ్. చౌడప్ప బండనపల్లి నరసింహులు కునుతురు గోపాల్ గజ్జల శివ అజతకృష్ట ముర్తి రమణ స్వామి విజయ్ కుమార్ గరిడంపల్లి తేజ మల్లికార్జున తాడిమర్రి నాగరాజు బనానపల్లి రామాంజనేయులు బత్తుల నాగార్జున చిన్నోడు ఓబులేసు నామాల రామాంజనేయులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 08:** మండపేట పట్టణంలో ఆర్యవైశ్య ఆరాధ్య దైవం శ్రీ మాతా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వైభవంగా జరిగింది. బుధవారం స్థానిక వల్లూరి వారివీధిలో ఆలయం వద్ద అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద నుంచి మేళ తాళాలు, కేరళ వాయిద్యాలు, విచిత్ర వేషధారణలలో కలువ పువ్వు సెంటర్,కేపీ రోడ్డ్ మీదుగా అమ్మవారి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా సాగింది.భక్తులు అమ్మవారిని దర్శించి,తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాళ్ళకూరి గొల్ల బాబు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సంకా శ్రీనివాస రంగా, ఆలయ ధర్మకర్త బోనగిరి సుబ్బారావు, కాళ్ళకూరి శ్రీనివాస్ ,వాకచర్ల గుప్తా, కేశవరపు శ్రీనివాస్, నాళం కిట్టు , యిమిడిశెట్టి నాగభూషణం అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేగుళ్ళ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 08:** మండపేట మండలం, ద్వారపూడి గ్రామంలో బీసీ కార్పొరేషన్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఉపయోగపడుతుందని చెప్పారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన, సాధికారితకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. మహిళలందరికీ వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి మెరుగుపరచడంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కుట్టు మిషన్ కేంద్రాలలో 90 రోజులు పాటు శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం కుట్టుమిషన్ కూడా ఉచితంగా అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండపేట మండల టీడీపీ అధ్యక్షులు యరగతపు బాబ్జి, గ్రామశాఖ అధ్యక్షులు సత్తి సత్యనారాయణ, చేకూరి రమేష్ రాజు, చింతా దొరబాబు, కంకటాల మురళీ కృష్ణ, అడబాల వెంకటరాజు, సలాది బాలసుబ్రహ్మణ్యం, పల్ల బాబు, తానంకి చంద్రశేఖర్, గోణం పుల్లయ్య, కేదగని గోవిందు, గిలకంశెట్టి సత్తిబాబు, గజ్జి వెంకటరమణ, పుట్టపూడి కిరణ్, వర్రె వీరబాబు, సూరిబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ధర్మవరం తేరు పండుగకు స్వాగతం!

15 వార్డు టీడీపీ చేనేత నాయకులు

పల్లెం కృష్ణ



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 8:** ధర్మవరం తర తరాల చరిత్ర సంస్కృతి శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి వారి రథోత్సవం తేరు పండుగ కు సకల జనులకు స్వాగతం అంటూ పట్టణ 15 వార్డు టీడీపీ చేనేత నాయకులు పల్లెం కృష్ణ పేర్కొన్నారు. ఈ బ్రహ్మోత్సవాలులో భాగంగా 10 వ తేదీ తేరు పండుగ జరుగుతుందని ఈనెల 14 వరకూ జరుగుతయాన్నారు.